

డా.సి.నారాయణరెడ్డి స్మరణలో

రచయిత్రుల

# కొత్త కథలు

వంశీ
ప్రచురణ

# రచయిత్రుల కొత్తకథలు

(కథల సంకలనం)

**Rachayitrula Kotha Kathalu**
(a collection of Stories by eminent telugu writers)

**First Edition: August 2017**
Copies: 1000

**Price: Rs. 200/-**

Published by:
**Vamsee Cultural & Educational Trust**
Satyasai Puram, Kuntloor Village, Abdullapurmet Mandal,
Ranga Reddy Dist. 501 505, Telangana State, India
Email: ramarajuvamsee@yahoo.co.in
Cell :9849023852

For Copies:
**Navodaya Book House**
Kachiguda, Hyderabad.

DTP and Layout:
**Lanka Rajeshwari**
Cell : 9247141368

Cover Design:
**Ramana Jeevi**

Printers:
**Marvellous Printers,**
Nallakunta, Hyderabad - 500 044.

---

With the support of **- Dr. Sreenivasa Reddy Alla, USA.**

---

ఈ కథల సంకలనంలోని కథల్లోని ఆయారచయిత్రుల అభిప్రాయాలు వారి స్వంతం.
వంశీ కల్చరల్ & ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌వారికి ఎటువంటి బాధ్యతకానీ, సంబంధంకానీ లేదు.

# విశ్వ విపంచి



డా॥ సి. ఆనందారామం

సగర్వంగా క్లాస్ రూంలోకి అడుగుపెట్టిన విద్యుల్లత షాక్ కొట్టినట్లు ఆగిపోయింది. ఎదురుగా, విపంచి, అదీ మొదటి బెంచీల్లో! నవ్వుతూ ఎవరితోనో కబుర్లు చెబుతోంది.

విపంచి... తన ఇంట్లో పనిచేసే పనిమనిషి విపంచి. ఆమె వచ్చి మొదటి బెంచీలో కూర్చుంటే తనేమో వెనక బెంచీలో...

గొప్పగా తనను చూసి నవ్వబోయింది విపంచి. మూతి తిప్పి రుసరుసలాడుతూ కూచుంది విద్యుల్లత.

క్లాసులు మొదలయ్యాయి. విద్యుల్లత తలలో ఒక్క పాఠం కూడా ఎక్కడం లేదు. ఇంటర్వెల్ అయ్యేవరకూ ఎలాగో ఉగ్గపట్టుకుని, అడిగేసింది. "మా నాన్నగారు బోలెడు డబ్బు డొనేషన్ కట్టి ఇక్కడ నాకు సీట్ తెప్పించాడు. నీకు డొనేషన్ ఎవరు కట్టారు?" అని అడిగేసింది.

"మా నాన్నగారు నాకు డొనేషన్ కట్టలేదు. కష్టపడి చదివి ఫస్ట్‌క్లాస్ మార్కులు తెచ్చుకున్నాను. నా మార్కును బట్టి నాకు సీట్ ఇచ్చారు." కంఠంలోని గర్వరేఖ రాకుండా అంది విపంచి.

స్కూల్ నుంచి ఇంటికి రాగానే తండ్రి దగ్గర "నన్ను ఆ స్కూల్

నుంచి మార్పించి మరో స్కూల్‌లో చేర్పించండి” అని పేచీ మొదలు పెట్టింది విద్యుల్లత.

తండ్రికి బాగా కోపం వచ్చింది. “అది మంచి స్కూల్ అని కష్టపడి యాభైవేలు డొనేషన్ కట్టి చేర్పించాను. మళ్ళీ మళ్ళీ మార్చేటంత గొప్పవాడిని కాదు నేను. అయినా, ఇక్కడ నీకేం తక్కువయింది? విపంచిని చూసి దానిలాగ చదువుకోవడానికి మారుగా, స్కూల్ మార్చమంటావా? బుద్ధిలేదా?” అని తీవ్రంగా మందలించాడు.

అతను మధ్యతరగతి ఉద్యోగి. చదువు మీద ఆసక్తితో కూతుర్ని చదివిస్తున్నాడు. విద్యుల్లతకి విపంచితో కలిసి చదువుకోక తప్పలేదు. ఒకసారి తన పాత పుస్తకాలు విపంచికి ఇవ్వబోయింది.

“అక్కర్లేదు. మా అమ్మ ఎప్పుడో నాకు కొనేసింది” అంది విపంచి.

విద్యుల్లత మనసులో మండినా ఏం చెయ్యలేకపోయింది.

ఒకరోజు విపంచి తల్లికి ఆరోగ్యం సరిగా లేక విపంచి పనికి రావలసి వచ్చింది. విద్యుల్లత ఆమె వెంట తిరిగి, “ఇక్కడ ఊడు”, “ఈ మూల సరిగ్గా తుడు”, “ ఈ గిన్నెలో జిడ్డు వొదల్లేదు”, ఈ మూకుడు మాడు బాగా తోమాలి” అంటూ వేధించింది.

తన నోట్లో ఏదో అనుకుంటూ అన్ని పనులూ చేసింది విపంచి. “ఏయ్ నన్ను తిట్టుకుంటున్నావ్?” అని అరిచింది విద్యుల్లత.

“లేదు. ఈ రోజు తెలుగు పద్యం కంఠోపాఠం చెయ్యమన్నారు. అది నోట్లో వల్లించుకుంటూ పనిచేస్తున్నాను”. తెల్లబోయింది విద్యుల్లత.

అప్పటి వరకు తనకు తెలుగు పద్యం రాలేదన్న విషయం గుర్తొచ్చింది. కాళ్ళు వణికాయి.

మరొక రోజు తన పాత యూనిఫాం బట్టలు తెచ్చి విపంచికి ఇచ్చి “తీసుకో” అంది.

విపంచి “ఒద్దు” మాకు గవర్నమెంటువారే సంవత్సరానికి రెండు జతల యూనిఫాం బట్టలు ఇస్తారు.

# పసి మనసుకు తెలియని అనుబంధాలు



పోలాప్రగడ రాజ్యలక్ష్మి

"అమ్మా నిన్నంతా కనిపించలేదు. ఎక్కడికి వెళ్ళావు? నీ దగ్గర పడుకున్న బుజ్జిగాడు ఎవరు?" అని బేలగా అడిగాడు మూడేళ్ళ ధృవాను. ఆ మాట విన్న మీనాక్షికి జాలేసింది.

ఎలా చెప్పాలో అర్థం కాక ఇలా రా బాబూ ధృవా! అంది ప్రేమగా,

"నేను రాను వాడెవరు? ఎందుకు వచ్చాడు మనింటికి అమ్మా" అన్నాడు.

"బాబూ, నీకు బుజ్జి తమ్ముడు. వీడితో ఆడుకోవచ్చును అంది మీనాక్షి. నేను రాను వాణ్ణి తీసెయ్యి" అన్నారడు కోపంగా ధృవ.

వాడు పాలు తాగి బజ్జున్నాడు. నిద్ర లేచాక, నీవు ఆడు పలకరిస్తాడు.

"నువ్వు బామ్మ దగ్గరకి వెళ్ళి నీళ్ల పోసుకొని అమ్మ తినిరా? తాతయ్యతో కబుర్లు చెప్పు' అంది మీనాక్షి.

"ఏం నీదగ్గరికి రాకూడదా? నువ్వు నాకు అన్నం పెట్టవా? ఎత్తుకోవా?" అని ఏడ్చేశాడు దృవ. కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ..

మీనాక్షికి జాలేసి మనసు కరిగిపోయింది. సంతోషమొచ్చినా, బాధవచ్చినా కళ్ళు చెపుతాయి.

ఇంతలోకి వాళ్ళ బామ్మ వచ్చి రారా ధృవా! అని తీసుకువెళ్ళింది. ధృవుడికి మెల్లిగా కబుర్లు చెపుతూ, నీళ్ళు పోసి, అన్నం తినిపిస్తూ.. మన పక్క వాళ్ళింట్లో బుల్లి కుక్క పిల్ల ఉంది కదూ! అది భౌ..భౌ.. మంటుంది కదూ! బుజ్జికుక్కపిల్ల బాగుంది కదూ! వాళ్ళ శారద దాంతో ఆడుకుంటుంది. అని చెప్పుతుంటే తిన్నాను.

"బామ్మా అమ్మ దగ్గర బజ్జున్న బుల్లి బాబు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు. నువ్వైనా చెప్పు బామ్మా?" అన్నాడు ధృవుడు.

వాడికి ఎలా చెప్పాలో అర్థం కావటం లేదు. మన దేవాలయానికి వెళ్ళాం కదా. అప్పుడు దేవుణ్ణి అడిగింది అమ్మ. నీతో ఆడుకోడానికి తమ్ముణ్ణి ఇమ్మని అడిగింది. అలాగే ఇచ్చాడు. ఇంక వెళ్ళి ఆడుకో. వీధిలో తాత దగ్గరికి వెళ్ళు. నాకు పని వుంది అని గట్టిగా కసిరింది కోపంగాను. ధృవుడికి బామ్మ మీద కోపం వచ్చి తాత దగ్గరికి పరిగెట్టాడు.

"ఏరా బాబూ ఏం చేస్తున్నావు. నీకు బుజ్జి తమ్ముడు పుట్టాడు కదూ" అన్నాడు తాతగారు.

"తాతయ్యా అమ్మ నాది కదా" అన్నాడు. "నీదే నాన్నా" అన్నాడు తాతగారు.

"మరి, వాడితోనే ఉంటుందా, ఇంక నాతో మాట్లాడదా? నన్ను ఎత్తుకోదా? అన్నం తినిపించదా?" అని భోరున ఏడ్చేశాడు ధృవ. ఊరుకో నాన్నా అని ఎత్తుకుని కళ్ళు తుడిచి చాక్లెట్టు కొనుక్కుందాం పద అని వీధిలోకి తీసుకెళ్ళాడు.

పక్కింటి మూడేళ్ళ శారద కుక్కపిల్లతో కనిపించాక, ఏడుపు మరచిపోయాడు దృవుడు.

ఈ రోజుల్లో పిల్లలు, పిల్లలు కాదు పిడుగులు అని, యక్ష ప్రశ్నలు, లక్ష ప్రశ్నలు వేస్తారు. మా చిన్నతనంలో ఇన్ని ఆలోచనలు, ఎరగం అని ధృవుఢి తాతగారు ఆశ్చర్యపోయాడు.

చాక్లెట్ తింటూ తండ్రి రాసుకునే గదలోకి వెళ్ళాడు. "డాడీ, డాడీ" ఏం, ఎందుకురా? అన్నాడు ధృవుడి తండ్రి శర్మ.

"అమ్మ నాది కాదా", అడిగాడు. నీదేరా బాబూ అన్నాడు ముద్దుగాను.

# స్వాభిమానం



శారదా అశోకవర్ధన్

అప్పుడే శ్రీవారికి  పిల్లలిద్దరికీ టిఫిన్లు పెట్టి, ఆఫీసుకి, స్కూలుకీ డబ్బాలు కట్టి, వాళ్ళు వెళ్ళాకా రెండు చెంబులు స్నానం చేసొచ్చింది సుమ. 'ట్రింగ్...ట్రింగ్'...మంటూ డోర్‌బెల్ మోగడం చూసి, ఎవరు బాబూ పొద్దున్నే... కొంపదీసి చుట్టాలు కాదు కదా... అయినా ఇదే అమెరికా అయితే, ఇలా అస్తమానం ఎవరో ఒకరు బెల్ కొట్టడాలూ, చెప్పకుండా వచ్చేయడాలు ఉండవుట. మనకే.. ఏ ఫార్మాలిటీసు లేనిది "అని విసుక్కుంటూ వెళ్లి తలుపు తెరచి "హాయ్... అంటూ ఏమిటే సడెన్‌గా ఊడిపడ్డావ్...ఒక ఫోన్ కొట్టొచ్చుగా" అంటూ, ప్రేమ చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకొచ్చింది.

'ఒక షాకింగ్...సర్‌ప్రైజ్ వార్త నీకు వెంటనే చెప్పెయ్యాలనీ, ఫోనెందుకులే అని ఒచ్చేశా... ఎక్కడికైనా వెళుతున్నావా"? అంటూ సోఫాలో కూర్చుంది ప్రేమ.

'ఏంటే? అంత షాకింగ్ సర్‌ప్రైజ్‌నూ? చెప్పు..చెప్పు...' అంటూ ప్రేమకి ఎదురుగ్గా ఉన్న సోఫాలో కూర్చుంది సుమ. "మన ఫ్రెండ్ లలిత లేదూ.. అదే సీతాఫల్‌మండి లలిత కాదు... మారేడ్‌పల్లి లలిత... వాళ్ళ నాన్నగారి సంగతి" అంది.

'ఏమయిందతనికి?' కంగారుగా అడిగింది సుమ. 'ఏదో అయిందట.. అయితే నీకు జ్ఞాపకం ఉందా? లలితా వాళ్ళమ్మగారు, గీతా ఆంటీ పోయినప్పుడు వాళ్లంట్లోనే. ఆవిడ ఉన్నప్పటి నుంచీ వంటకి కుదిరిందే ఒకావిడ, ఆవిడకి, వాళ్ల నాన్నగారు ఆమెను పెళ్ళి చేసుకున్నారట'' కళ్లు పెద్దవి చేసి, చేతులు తిప్పుకుంటూ చెప్పింది ప్రేమ.

'అవునా? అదేం పని? నోరు తెరచింది సుమ.

'అదే..!'

'అది కాదే... ఈ వయసులో అతనికి పెళ్లి కావలిసొచ్చిందా? ఆంటీ పోయి ఆర్నెల్లయినా అవలేదు. అయినా అతనికే ఏదో జబ్బుట కదా?.. అయితే మాత్రం ఎదిగిన పిల్లలూ, మనవలూ, మనవరాళ్ల ముందు ఇదేం పని? నలుగురూ నవ్వుతారని కూడా లేదా? సుబ్బరంగా, ఆ ఇల్లూ, ఆంటీ నగలూ అన్నీ రాసిచ్చేసుంటాడు. లేకపోతే ఎందుకు చేసుకుంటుందీ ఈ ముసలోణ్ణి'' అంది సుమ.

'ఈ విషయం తెలిసి, ఎవరికీ మొహం చూపించలేమని, బాధ పడుతున్నారంట లలితా, వాళ్లన్నయ్య శ్రీరాం, సౌందర్యలు, బంధువుల ముందు పరువు పోయిందని కుంగిపోతున్నారట' చెప్పింది ప్రేమ.

అవును మరి... రిటైరయి ఐదేళ్లవుతుంది. ఆంటీ పోయి ఆర్నెల్లు కాలేదు. ఇప్పుడాయనకి ఇంకో పెళ్లాం కావలసిసొచ్చిందా? సిగ్గుండఖ్కర్లా? అసలు.. ఈ మొగాళ్లంతా ఇంతే... ఎన్ని పెళ్లిళ్లకయినా సిద్ధపడతారు. అదేదో సామెతుందిగా... 'తాతా పెళ్లాడతావా? అంటే పిల్లనెవరిస్తార్రే' అంటాట్ట కానీ నాకు పెళ్లేమిటీ అన్నాట్ట... వాళ్లకి ఆయావ చావదు. అంది.

'అన్నట్టు ఈ మధ్యనే, రామన్ గారికి పెరాలేసెస్ అటాక్ వచ్చిందిట. కుడికాలూ, కుడిచెయ్యికి ఇప్పుడు తగ్గిందట.. ఫిజియోథెరపీ చేస్తున్నారట. మొన్నామధ్య అమెరికా నుంచి కవిత ఒచ్చిందట. నాకు ఫోన్ చేసింది దాని మరిది పెళ్లిట. పెళ్లయిపోయిన మర్నాడే వెళ్లిపోతుందట. నిన్నూ అడిగానని చెప్పమంది చెప్పింది ప్రేమ.

లలితా వాళ్లది ఎంత పెద్దిల్లే.. వెనక తోటలో కొబ్బరి చెట్లు, మామిడి చెట్లు, పూల చెట్లు... జాజిపూలు, కనకాంబరాలు, రోజా దండలు అది

# గోడలు కదిలాయి



డా॥ ముక్తేవి భారతి

జయ ఇంట్లో వెనక చిన్నగదిలో ఉంటున్నాడు రాజయ్య చాలాకాలంగా. జయ స్కూల్లో టీచర్. పిల్లలందరినీ తల్లిలా లాలిస్తుంది జయ. జయ అంటే అందరికీ ఇష్టమే.

జయ తల్లి హఠాత్తుగా మరణిస్తే తండ్రి ఒంటరివాడయిపోయాడు. 'జయా, నీ చెల్లెల్ని, తమ్ముణ్ణి చూసే బాధ్యత మీ అమ్మ నీకు అప్పగించిందా' అన్నాడు ఎటో చూస్తూ జయ తండ్రి రామారావు, రహస్యంగా కళ్ళొత్తుకుంటూ.

'ఆ బాధ్యత నాది, మీరు బెంగ పడకండి' అంది జయ. రామారావు పెదాలపై చిరునవ్వు కదిలింది. 'నీకు పెళ్ళిచేసి అత్తవారింటికి పంపాలని మీ అమ్మ ఎంత తాపత్రయపడిందో' అలా అంటూ జయకేసి చూసాడు తండ్రి. దీనికి పెళ్ళి చేసేయాలి. ఈ పిల్లలిద్దర్నీ నేను చూసుకోవాలంతే. తండ్రి మనసులో అనుకుంటుంటే, 'నాన్నా మీరేమీ బాధ పడకండి నేను పెళ్ళి చేసుకోను, వీళ్ళిద్దర్నీ పెద్దవాళ్ళని చేసి అమ్మ ఆత్మకి శాంతి కలిగిస్తాను' జయ అలా అనేసరికి రామారావుకి కన్నీళ్ళాగలేదు.

కాలం ఎవరితోనూ సంబంధం లేకుండా ముందుకు కదిలిపోతుంది.

రామారావు గుండెపోటుతో మరణించాడు. జయ వాలు కుర్చీలో

పడుకుని గతాన్ని తల్చుకుంటోంది. 'అక్కా ఈ ఒక్కసారి నాకు సహాయం చేయి. ఆ పెద్ద గొలుసు బాంక్‌లో తాకట్టు పెట్టి డబ్బు తెచ్చిపెట్టు, ప్లీజ్, ఇంతకుముందు ఎన్నిసార్లు ఆ గొలుసు మనని కాపాడింది' అన్నాడు రవి.

జయకి తండ్రి మాటలే గుండెల్లో కదలాడాయి. ఆడపిల్లకి నగలు అందానికే కాదు, అవసరానికి కూడా అని

జయ తల్లి తనకిచ్చిన పెద్ద గొలుసు తమ్ముడికోసం, ఓసారి చెల్లెలికోసం బాంక్‌లో పెట్టి డబ్బు సర్దింది. ఇంకెన్నిసార్లో అది మరచిపోయారిద్దరూ జయకి నవ్వొచ్చింది తనవాళ్ళనే మరిచిపోవటం.

తన కష్టంలో తోడునీడగా నిలిచిన రాజయ్య అంటే జయకి చాలా గౌరవం. తండ్రి లేకపోయినా, తండ్రిలాంటివాడే రాజయ్య. జయ చేతిలో బాంక్ నుంచి వచ్చిన కాగితం కదులుతోంది.

ఓ అనాథ పిల్లకి పెళ్ళికి చేసి వున్న డబ్బంతా ఖర్చు చేసేసిన జయ, అప్పుడయినా బాధపడలేదు. అంత అవసరం వస్తే, అమెరికాలో ఉన్న తమ్ముడు సాయం చేయడా, బొంబాయిలో ఉన్న చెల్లెలు సాయం చేయదా అనుకుంది. అయినా ఈ ఇద్దర్నీ పెంచి పెద్ద చేసింది తనేగా అనుకుంది గర్వంగా, తన తమ్ముడి కొడుకునే పెంచుకునేది తను త్వరలో.

ఒరేయ్ రవీ, బాంక్ నుంచి నోటీసులొస్తున్నాయి. ఆ పెద్ద గొలుసుకి డబ్బు కట్టాలిరా..

అక్కా నేనేమీ సాయం చేయలేనిప్పుడు, ఇక్కడ పెద్ద ఇల్లు కొనుక్కున్నా.. రవి ఫోన్ పెట్టేశాడు.

'అయినా అక్కా, ఇప్పుడా పెద్ద గొలుసు పోతే ఏం' మేము పిల్లల చదువుల్తో ఉక్కిరిబిక్కిరవుతుంటే, గొలుసు వదిలించటం ఎలా. చాలాసార్లు మన అవసరాలకి ఆదుకుందిగా చాలు. మీ మరిది గారు ఇలాంటివి ఒప్పుకోరు. పైగా, ఆ గొలుసు నువ్వు ఏనాడూ మెడలో వేసుకోలేదు, అయినా నాకనిపిస్తుంది నాన్న కూడా అమ్మ పోయాకా, ఆ గొలుసు నీకే ఎందుకిచ్చారో , నాకూ సగం ఇవ్వచ్చుగా. చెల్లెలి మాటలు అర్థమయిన జయ ఫోను పెట్టేసింది. ఈ చెల్లెలు కూతురికి ఎంత ప్రేమ పంచిందో తన అంతరాత్మకు తెలుసు!. ఒక్కసారిగా జయ గుండె పట్లు

# మనిషి జాడలు



కన్నెగంటి అనసూయ

బలరామయ్య తల్లి కాలం చేసిందని ఫోను, తిరిగే తిరిగే మనిషి...... ఉన్నట్టుండి బాత్రూములో కాలుజారి పడిపోయి మరి లేవలేదట, ఎన్ని గంటలకి పోయిందో ఎవరికీ తెలియదుగానీ...

"రామ్మమ్మ ఇంట్లోంచి గిన్నెల శబ్దాలేవీ వినపడటం లేదేమిటి? ఏ జ్వరమైనా కాసిందో ఏమో..పాపం? అసలే పెద్దావిడ.. కాఫీ తాగుద్దేమో.. అడుగుదాం." అనుకుంటూ దక్షిణం వైపు ఇంట్లో ఉండే సూర్యకాంతం దొడ్డితలుపు తెరుచుకుని లోపలికి వెళ్ళి చూసేసరికి చనిపోయి ఉందట. ఊర్నించి ఒకటే ఫోన్లు, చేసినోళ్లల్లా చెప్పిందే చెబుతున్నారు. చెప్పేసి చివరగా..

"ఎంతదృష్టమో.. ఇలాంటి చావు ఎవరికీ రాదు. పట్నంవచ్చి తనతో ఉండమని కొడుకెన్నిసార్లడిగినా ఉన్న ఊళ్ళో హాయి రాదని మొండిపట్టు పట్టి ఒంట్లో ఓపిక లేకపోయినా ఇక్కడే ఉంది తప్ప కాలు కదపలేదు.." అని ఊరూవాడా అంతా గోలగోలగా చెప్పుకుంటున్నారట.

బలరామయ్య తండ్రికి, తాతకీ కూడా అన్నదమ్ములెవరూ లేకపోవటంతో.. ఊళ్ళో ఇంటిపేరున్నోళ్ళు కూడా ఎవరూ లేరు. చాకలికీ, మంగలికీ కబురెట్టమనీ, కుమ్మరోళ్ళ ఇంటికెళ్ళి కుండతెచ్చి రెడీగా

పెడదామని బయలుదేరుతున్నాననీ చేసినోళ్లందరికీ చెబుతూనే ఉన్నాడు బలరామయ్య.

'ఊళ్ళోనే కదా...! కబురెట్టాంలే...! వాళ్ళపనులు వాళ్ళు చేసుకుపోతార్లే... నువ్వు బయలుదేరు? ఊరంటే అదే కదా.. కష్టాల్లో చేదోడువాదోడు. ఒకరికొకరి సాయం.

తెలిశాకా ఇక ఒక్కక్షణం కూడా నిలవలేకపోయాడు బలరామయ్య. పదేపదే తల్లి గుర్తుకొస్తూనే ఉంది. ఏదో హడావిడిగా వాళ్ళకీ వీళ్ళకీ ఫోన్లు చేస్తున్నాడుగానీ కాళ్ళూ చేతులూ ఆడటంలేదు.

సత్యవతమ్మ పరిస్థితీ అంతే. కూతురు కవిత తొలిచూలు బాలింత. కాన్పయి బిడ్డపుట్టి అప్పటికి ఆరువారాలే. చంటి బిడ్డతోనూ బాలింతరాలితోనూఊపిరి సలపనంత పని. అది కాదు గానీ, కవితని చంటిబిడ్డతో మూడోనెల్లో అత్తారింటికి పంపాలని తేదీ నిర్ణయించాకా ఈ లోపు ఒకసారి పసిబిడ్డని తీసుకుని ఊరెళ్ళి అత్తగారికి చూపించి వద్దాం అనుకుని ఆ పన్లోనే ఉన్నారు. తీరా చూస్తే ఈలోపే ఈవిడ ప్రాణం వదిలేసింది. అయ్యో అత్తగారు చూసుకోలేకపోయిందే మునిమనవణ్ని అని తెగ బాధగా ఉంది సత్యవతమ్మకి.

ఈ తల్లీబిడ్డల్ని ఏం చెయ్యాలి? తీసుకెళ్ళటమా..? వదిలి వెళ్ళటమా? అన్న ఆలోచనా రాకపోలేదు, అదే మాట అంటే..

"అదేంటమ్మా అలా అంటావ్? బతికుండగా నా కొడుకును ఎలాగూ చూపించలేకపోయాను. కనీసం నాయనమ్మ శవానికైనా తన మునిమనవణ్ని చూపిద్దాం..." అంది కవిత నాయనమ్మ గుర్తొచ్చి గొంతులో సుళ్ళు తిరుగుతున్న బాధ దిగమింగుకుంటూ.

"అయ్యో నాతల్లే.. చూపించద్దని నేనెందుకంటానమ్మా... బతికుండగా చూసుంటే తెగమురిసిపోయేది ముద్దులు మూటగట్టె మనవణ్ణి చూసుకుని... మనమూ వెళదామనే అనుకున్నాం కదా... ఈలోపు ఇంతలా ముంచుకొచ్చేస్తుందని మనం అనుకోలేదు కదా....! ఏంచేస్తాం..! ఆవిడ టైం అయిపోయింది. మన చేతుల్లో ఏమీ లేదు...! నేననేదేమంటే ఆ హడావిడిలో పిల్లాణ్ని సరిగ్గా పట్టించుకోగలుగుతావోలేదోననేనమ్మా...

# వెన్నెల పుష్పాలు



వావిలికొలను రాజ్యలక్ష్మి

"హలో, అమ్మా! ఎలా ఉన్నావ్?"

"ఆ.., బాగున్నాను చిన్నూ! నీవు పాప...అల్లుడుగారు ఎలా ఉన్నారు?"

"మీ అల్లుడు, పాప... ఇంకా నేనూ... అంతా కులాసాగానే ఉన్నామమ్మా."

"చాలా రోజులకు ఫోన్ చేశావ్ చిన్నూ!"

"అవునమ్మా, నేనీ మధ్య కాస్త బిజీగా ఉన్నాను. అందుకే ఫోన్ చేయలేకపోయాను. నీవిప్పుడేం చేస్తున్నావమ్మా? ఖాళీగా ఉన్నావా? లేక ఏదైనా పనిలో ఉన్నావా? తర్వాత ఫోన్ చేయనా?"

"లేదు లేదు తల్లీ ! మాట్లాడు. నేనిప్పుడు ఖాళీగానే ఉన్నాను చిన్నూ! మీ నాన్నగారు ఆఫీస్‌కు వెళ్లాక ఇంక నాకేం పని ఉంటుంది చెప్పు? అంతా తీరుబాటేగా..."

"మరే, అమ్మా! నీవేమి అనుకోనంటే నిన్నొక విషయం అడుగుదామనుకుంటున్నాను."

"ఏంటది తల్లీ... అడుగు"

"ఐతే మరి నిజంగానే అడగమంటావా అమ్మా?"

"అయ్యో, ఎందుకే నీకీ సందేహం? అడగమనే అంటున్నానుగా, అడుగు...నిర్భయంగా"

"ఐతే అడిగేస్తున్నాను. నేనడిగినాక నీవు మరోలా అనుకోకూడదు."

"ఓ, నాకిప్పుడు అర్థమైందమ్మాయ్! నీవడిగేదేమిటో, మీ అక్కయ్యలా నీకూ ఏమన్నా డబ్బు కావాలా చిన్నూ? ఎంతేమిటి... పాతికవేలా? యాభైవేలా?

"హలో, హలో చిన్నూ! మాట్లడవేం? మౌనంగా ఉంటే ఫోన్ పెట్టేశావేమో అనుకున్నాను. నేనడిగిన ప్రశ్నకు కోపమొచ్చిందా?"

"నీవడిగిన తీరులో... ఆ ప్రశ్నలో ధ్వనించిన ఒకింత వెటకారానికి క్షణంలో ఖిన్నురాలినై...నోటమాట రాక మాట్లాడలేకపోయానమ్మా...అంతే"

"సారీ, తల్లీ! నీ గాద్గదిక స్వరంలో వినిపించిన ఇందాకటి మాటలకి నిజంగా నేను తప్పు మాట్లాడినానేమోనని నాకే చాలా బాధనిపిస్తుంది."

"ఎందుకలా అడిగావు అమ్మా? నాకెందుకమ్మా మీ డబ్బు?!"

"నీ మనస్సు నాకు తెలుసు చిన్నూ! నీవు పెద్దులాగా కావు, కాగూడదనే నాకోరిక తల్లీ..."

"నీవేదో బాధల్లో ఉన్నావని నాకనిపిస్తుంది. నాకు తెలియక అడుగుతాను అక్కయ్యకు మాత్రం డబ్బెందుకమ్మా? బావ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. బాగానే సంపాదిస్తున్నాడుగా... ఏ బాదరబందీలేదు. ముత్యాల్లాంటి ఇద్దరు మగపిల్లలు...చింతలు లేని చిన్నకుటుంబం."

"మీ అక్క మనస్తత్వం చిన్నప్పటి నుంచి కూడా నీకు తెలుసు కదా! పెద్దు స్వభావం పూర్తిగా నీ స్వభావానికి వ్యతిరేకం. ఈ మధ్య మీ అక్క చాలా తెలివి మీరిపోయింది. ఇంకా బాగా మారిపోయింది కూడాను. ప్రతి పనిని డబ్బుతో ముడేసి లాభనష్టాలు బేరీజు వేసే తత్త్వం తనది. నిజంగా ఈ మధ్య మీ అక్కకి పూర్తిగా డబ్బుపిచ్చి పట్టుకుంది. ప్రతి చిన్న అవసరానికి మీ నాన్నగారికి ఫోన్ చేసి డబ్బు పంపమంటూ తెగ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rachayitrula+Kotta+Kathalu**

* * *